TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 175 సోమవారం 17-02-2025 పేజీలు : 06 వెల : 05/-

## గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించండి

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టాలని, స్టడీ సర్కిళ్లను ఉద్యోగ కల్పన కేంద్రాలుగా మార్చాలని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలపై తాజాగా సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. గురుకుల విద్యాలయాల్లో రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యార్థులు పూర్తిగా అందుబాటులో ఉంటారు. ఈ నేపథ్యంలో వారందరికీ ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందని అధికారులకు తెలిపారు.బీసీ స్టడీ సర్కిళ్లలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్‌ను అనుసరించి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. డీఎస్సీ, బ్యాంకింగ్ వంటి పరీక్షలపైనా దృష్టి సారించాలని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల భవనాలకు అవసరైన మరమ్మతులు, కిటికీలు, ప్రధాన ద్వారాలకు దోమతెరల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తామని, అలాగే అద్దె భవనాల బకాయిలు కూడా వెంటనే విడుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ ఆస్తులు, నిర్వహణ, ఆదాయ వనరులపై, ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, వాటికి ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి తదితర అంశాలపై చర్చించారు.దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీ ఆర్క్, బీ ప్లానింగ్ ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్ సెషన్-1 పేపర్ 2ఏ, 2బి ప్రాథమిక కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెలువడింది. ఈ మేరకు ఎన్‌టీఏ ప్రకటన విడుదల చేసింది.



పరీక్షలకు హాజరైన అభ్యర్థులు ఫిబ్రవరి 15 నుంచి 16వ తేదీ వరకు అభ్యంతరాలను ఆన్‌లైన్ ద్వారా తెలుపవచ్చని అన్నారు. కాగా జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ 2025 జనవరి 30వ తేదీన జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా జేఈఈ (మెయిన్) తుది ఫలితాలు విడుదలైనాయి. త్వరలోనే జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ ఫలితాలు కూడా వెల్లడికానున్నాయి.

## తిరుమల శ్రీవారి భక్తులకు పంగనామాలు

### - కొత్త తరహా మోసం వెలుగులోకి

**తిరుపతి, ఫిబ్రవరి 16:** తిరుమల శ్రీవారి దర్శనానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారన్న సంగతి తెలిసిందే. అక్కడ శ్రీవారి సేవకు సంబంధించిన టోకెన్లు జారీ చేస్తారు. అయితే ఈ టోకెన్ల జారీలో తాజాగా భారీ మోసం వెలుగు చూసింది. ఓ వ్యక్తి ఏకంగా 14 మందిని బురిడీ కొట్టించాడు. హైదరాబాద్‌కు ఈ 14 మంది భక్తుల నుంచి ఒక్కొక్కరి నుంచి రూ.800 చొప్పున వసూలు చేశాడు. వీరంతా శ్రీవారికి సేవ చేయాలని భావించి టికెట్లు బుక్ చేసుకునేందుకు యత్నించారు. అయితే అవి బుక్ కాలేదు. దీంతో కృష్ణారావు అనే వ్యక్తిని వారంతా ఆశ్రయించి టోకెన్లు కొనుగోలు చేశారు. వాటిని తీసుకుని ఆ 14 మంది తిరుమలకు చేరుకున్నారు.తీరా అక్కడి వచ్చిన తర్వాత కానీ అసలు నిజం బోధపడలేదు. తిరుమలకు వచ్చిన తర్వాత అసలు శ్రీవారి సేవకు ఎలాంటి టోకెన్లు ఉండవి, అవి ఉచితమని తెలిసి అంతా నాలుక్కరచుకున్నాఉ. దీంతో శ్రీవారి సేవ తామంతా కృష్ణారావు అనే వ్యక్తి ఒక్కరు రూ.800 చొప్పున చెల్లించి, టోకెన్తు కొనుగోలు చేసినట్లు టీటీడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో టీటీడీ విజిలెన్స్ అధికారులు పోలీసులకు తెల్పడంతో.. వారు కృష్ణారావుపై కేసు నమోదు చేశారు. కృష్ణారావు శ్రీవారి సేవ టోకెన్లతోపాటు ఇతర దర్శన టికెట్లు కూడా భక్తులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రంగంలోకి దిగిన పోలీసులు కృష్ణారావును గాలించే పనిలో పడ్డారు.మరోవైపు తిరుపతి లడ్డూ



ప్రసాదం కల్తీ వ్యవహారంలో ఇప్పటికే పోలీసులు నలుగురిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరిని కోర్టులో ప్రవేశపెట్టగా.. కోర్టు 5 రోజులపాటు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అనంతరం తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి తిరుపతిలోని సిట్ కార్యాలయానికి తరలించారు. ఫిబ్రవరి 18వ తేదీతో ఈ నలుగురి కస్టడీ ముగియనుంది.

## ఏడుగురు అధికారులకు నోటీసులు



**ఆంధ్రప్రదేశ్ (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** విశాఖలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు డిప్యూటీ కలెక్టర్లతోపాటు మరో ముగ్గురు అధికారులకు తాజాగా జాయింట్ కలెక్టర్ నోటీసులిచ్చారు. ఈనెల 22న విచారణకు హాజరుకావాల్సిందిగా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశాలు జారీ చేశారు. 22న శనివారం విశాఖపట్నం సంయుక్త కలెక్టర్ అశోక్ తన ఛాంబర్‌లో విచారణ జరపనున్నారు. అయితే.. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కొందరు విశాఖ కలెక్టరేట్ ఎఫ్-సెక్షన్ పర్యవేక్షకులుగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ చోట్ల డిప్యూటీ కలెక్టర్లుగా పనిచేస్తున్నారు. ఈ మేరకు.. ధర్మచంద్రారెడ్డి, ఎస్‌డీ అనిత, ప్రమీలా గాంధీ, సుబ్బారావు, బి.రవికుమార్, మురళీధర్, కె.విజయభాస్కర్ కు అధికారులు నోటీసులు అందించారు.క 2017లో విశాఖలోని కొమ్మాది, ఎండాడ ప్రాంతాల్లో 367, 368, 369, 370 సర్వే నంబర్లలో కొన్ని భూముల రికార్డులను ట్యాంపరింగ్ చేశారు. ఈ అక్రమాల విలువ 3వేల కోట్లు ఉంటుందనే చర్చ నడిచింది. దస్త్రాల తారుమారు విషయంలో అధికారుల పాత్రపై తీవ్ర ఆరోపణలు రావడంతో%ొ% నిజానిజాలు తేల్చేందుకు సిట్‌ను ఏర్పాటు చేసింది అప్పటి టీడీపీ ప్రభుత్వం. ఇక రంగంలోకి దిగిన సిట్ అధికారులు ఇద్దరు తహసీల్దార్లతోపాటు, రెవెన్యూ, సర్వేశాఖకు చెందిన కొందరు ఉద్యోగులను అరెస్టు చేశారు. అలాగే పలువురు ఐఏఎస్, డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులకు నోటీసులు జారీచేశారు. 2019లో ప్రభుత్వం మారడంతో కేసు కాస్తా మూలనపడింది. ఇక గతేడాది అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రికార్డుల ట్యాంపరింగ్ కేసును మళ్లీ సీరియస్‌గా తీసుకుంది. ట్యాంపరింగ్ కేసుకు సంబంధించి అభియోగాలు నమోదైన అధికారులపై విచారణ జరపాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులివ్వడంతో ఇన్వెస్టిగేషన్ స్పీడర్ చేశారు అధికారులు

## ప్రధానోపాధ్యాయుడికి దేహశుద్ధి





**నంధ్యాల (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** నంధ్యాల జిల్లా పాణ్యాం మండలం అలమూరు అప్పర్ ప్రైమరీ స్కూల్ చెందిన హెడ్ మాస్టర్ బరితెగించాడు. కళ్లు మూసుకుపోయిన విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న విద్యార్థినిల తల్లిదండ్రులు మూకుమ్మడిగా స్కూల్ వద్ద చేరుకుని హెడ్ మాస్టర్ ప్రవర్తనపై నిలదీశారు. అందరు కలిసి సదరు హెడ్ మాస్టర్‌కు దేహశుద్ధి చేశారు.గత కొంత కాలంగా విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూన్నాడంటు హెడ్ మాస్టర్ మల్లేశ్వర్‌ను చితకబాదారు. పరిస్థితి విషమించడంతో సహచర ఉపాధ్యాయులు హెడ్ మాస్టర్‌ను అక్కడి నుంచి తప్పించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు అందోళన చేపట్టారు. హెడ్ మాస్టార్ మల్లేశ్వర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.

## గంజాయ్ బ్యాచ్ వీరంగం

**భద్రాద్రి కొత్తగూడెం (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** పోలీసుల పని పోలీసులదే.. తమ పని తమదే అంటూ రెచ్చిపోతున్నారు మత్తు బ్యాచ్. పోలీసుల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ సరికొత్త అవతారం ఎత్తుతున్నారు. ఒకదారి మూసుకుపోతే మరో దారి ఎంచుకుంటున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా తెలివిగా మత్తు బిజినెస్ చేసేస్తున్నారు. అయితే, ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. చివరికి పోలీసులకు అడ్డంగా దొరికిపోతున్నారు. ఈ క్రమంలోనే.. పోలీసుల్ని బైక్‌తో ఢీకొట్టి గంజాయి గ్యాంగ్ పరార్ అవ్వడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచలనంగా మారింది.. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా దారులు రెచ్చిపోతున్నారు.. దీంతో పోలీసులు వారిని పట్టుకునేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి .. తనిఖీలు నిర్వహిస్తున్నారు.. ఈ క్రమంలోనే.. బైక్‌పై అక్రమంగా గంజాయి తరలిస్తున్న వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించిన పోలీసును నిందితులు బైక్ తో ఢీకొట్టి అక్కడినుంచి పరారయ్యారు.గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ బ్రిడ్జి సెంటర్ చెక్ పోస్టు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే.. తనిఖీల్లో భాగంగా బైక్‌పై వెళ్తున్న వారిని ఆపేందుకు ఓ పోలీసు ప్రయత్నించారు.. బారికేడ్ సాయంతో పోలీసు గంజాయ్ బ్యాచ్ ను అడ్డుకున్నా.. నిందితులు వాహనాన్ని ఆపకుండా ఏకంగా పోలీసును ఢీకొట్టి పరారయ్యారు.



TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# కూకట్పల్లి టియుడబ్ల్యూజె హెచ్ 143 నూతన కమిటీ రద్దు



**కూకట్ పల్లి(మన వెలుగు) ఫిబ్రవరి 16:** టి యు డబ్ల్యూ జె హెచ్ (143)రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణని కలిసి కూకట్పల్లి లో కొంతమంది వారి స్వార్థపూరితంగా వారి సొంత స్వలాబాలకొరకొరకు కూకట్పల్లికి ఏకగ్రీవంగా అందరి సంక్షేమంలో ప్రెసిడెంట్ ని ఎన్నుకున్నారని అబద్ధపు ప్రచారంతో మిమ్మల్ని కలిసి పదవి చేపట్టిన వారెవ్వరూ కూకట్పల్లి ఏ ఒక్క సభ్యులని కలవకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మిమ్మల్ని కలవడం మాకు ఆశ్చర్యంతో పాటు బాధని కలిగిస్తుందని తెలియచేస్తూ వెంటనే పూర్తిగా విచారణ జరిపి సబ్యులకు న్యాయం జరిగేలా చూస్తూ మొన్నటి నియామక పత్రం రద్దుచేసి అందరి సమక్షంలో ఎన్నికలు జరపాలని కూకట్పల్లి అధ్యక్షుడు చేగురి మహేందర్ తెలిపారు. అనంతరం అల్లం నారాయణ సానుకూలంగా స్పందిస్తూ.. నియామకపత్రాన్ని రద్దుచేస్తు నేనె స్వయంగా వచ్చి ఒక వారం రోజుల్లో.. అందరి సమక్షంలోనే ఎన్నికలు జరిపి అధ్యక్షున్ని నియమిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. ఆనందరావు, నగేష్, బొమ్మ గోపి, చంద్రకాంత్, షబ్బీర్, నాగమణి, అంజిబాబు, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి, నాగరాజు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

## - ఎస్పి జానకి షర్మిల శాంతి భద్రతల కట్టుదిట్టం




**బాసర (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** బంజారా ఆరాధ్య దైవం ఆధ్యాత్మిక మార్గదర్శకులు అయినటువంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి బాసర మండల కేంద్రంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా శాంతిభద్రతల దృష్ట్యా ఎస్పీ జానకి షర్మిల ఐపిఎస్ స్వీయ పర్యవేక్షణలో ఏ.ఎస్పి అవినాష్ కుమార్ ఐపిఎస్ ఆద్వర్యంలో జిల్లా పోలీస్ అధికారులు అందరూ ప్రజలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా, దేవస్థానం కి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బాసర లో ప్రశాంతంగా ముగిసిన సంత్ సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలు విజయవంతంగా జరుపుకున్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించిన సుమారు 250 మంది పోలీసులు.. నిన్న రాత్రి నుండి ఉత్సవాలు ముగిసే వరకు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీని భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ బందోబస్ట్ లో పాల్గొన్న అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, ఏ.ఎస్పి అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు నైలు, నవీన్ కుమార్, సైదారావు, ప్రేమ్ కుమార్, రమణా రావు, మల్లేష్, కృష్ణ, ఆర్.ఐ లు రామ్ నిరంజన్ రావు, రమేష్, రామ కృష్ణ , జిల్లా ఎస్ఐ లు, ఆర్.ఎస్ఐ లు మరియు జిల్లా పోలీస్ సిబ్బంది అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

## - ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ జయప్రదం చేయండి



**ముధోల్ ( మన వెలుగు) ఫిబ్రవరి16 :** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ పోస్టర్ లను ఆదివారం లోకేశ్వరం మండలం పుష్పూర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్మల్ - అదిలాబాద్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జె రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయినా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రేషన్ కార్డు లేని పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామని, మాఫీ చేయడంలో విఫలమయ్యారన్నారు. రైతు భరోసా పథకాన్ని 15 వేల నుండి 12 వేలకు కుదించి అవి కూడా ఇవ్వడంలో విఫలమవుతున్నారన్నారు. కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం తుంగలో తొక్కారన్నారు. పెన్షన్లు పెంచడంలో కనీసం ఆలోచనలో కూడా లేదన్నారు. రోజుకో పార్టీలు మారే వారిని పార్టీలో చేర్చుకోవడం మీద ఉన్న శ్రద్ధ, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో లేదన్నారు. ఒకపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగిపోయి అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈనెల 20వ తేదీన, ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకం, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం కై జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముత్తన్న, ప్రసాద్, పోతన్న, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి హుండీ లెక్కింపు



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** ముధోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ మల్లన్న దేవుని హుండీని లెక్కించారు. ఇటీవలే జాతర ఉత్సవాలు జరిగాయి. హుండీ లెక్కింపులో రూ.5,03,920 నగదు తోపాటు 8గ్రాముల బంగారం, 42 తులాల వెండి భక్తులు సమర్పించిన కానుకల రూపంలో వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, నిమ్మ పోతన్న, విఠల్ రెడ్డి, ముత్యం రెడ్డి, రావుల గంగారెడ్డి, దత్తాత్రి, భూమన్న, ప్రవీణ్ రెడ్డి, కండేల సాయినాథ్, సుధాకర్ యాదవ్, విఠల్ యాదవ్, పూజారి ఆశన్న, గంగన్న, ముధోల్ తాలూకా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేర్లింగంపల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** శిల్పారామం మాదాపూర్ లో ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి శ్రీయ వర్మ తన కూచిపూడి నృత్య ప్రదర్శనలో మండూక శబ్దం, మరకత మణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు లలిత ధనలక్ష్మి గొల్లపల్లి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, బ్రహ్మాంజలి, జతిస్వరం, మూషిక వాహన, శ్రీ శారదాంబ , చేరి యశోదకు, స్వరజతి, గరుడ గమన, లలిత హారతి, అంశాలను ఐశ్వర్య, నిత్య, తన్మయి, భవ్య, తేజశ్రీ, హిమ వర్షిణి, సంరిత, దీక్షిత, మానస అనన్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు కాంత రావు అన్నమాచారాయ గవర్నమెంట్ మ్యూజిక్ అండ్ డాన్స్ కాలేజీ లెక్చరర్ విచ్చేసి కళాకారులను అభినందించారు.

# కుల గణన గడువు పెంపు కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ (మనవెలుగు) ఫిబ్రవరి 16 :** కుల సర్వేలో పాల్గొనని వారు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. కుల సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకునేందుకు నేటి నుంచి (ఆదివారం) ఈనెల 28వ తేదీ వరకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ తమ గ్రామపంచాయతీ, ఎంపీడీవో, కార్యాలయాల్లో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో తమ వివరాలను సంబంధిత ఫారములలో నింపి అధికారులకు అందజేయవచ్చునన్నారు. సర్వేలో పాల్గొనని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సర్వేపై సందేహాలు ఉంటే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 63056 46600 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

## - ఇచ్చిన హామీలను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వం
## - అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్తోనే సాధ్యం
## - జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. భైంసా పట్టణంలోని హర్యాలీ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందని వెల్లడించారు. సంవత్సర కాలంలోనే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగులు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం మాటలతో కాకుండా చేతలతో ఇచ్చిన హామీల నెరవేరుస్తూ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్స్ వద్దకు వెళ్లే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా యూత్ కాంగ్రెస్- ఎన్ ఎస్ యు ఐ పాత్ర ఎన్నికల్లో కీలకమని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా నిరుద్యోగులు ప్రభుత్వానికి మరింత ముందుకెళ్లే విధంగా బలాన్ని ఇచ్చినట్లు అవుతుందన్నారు. చట్టసభల్లో నిరుద్యోగులు గొంతుకై నరేందర్ రెడ్డి ముందుకెళ్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్, జి. విట్టల్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు, ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

## - ఉద్యమంలో కవులు కళాకారుల పాత్ర మరువలేనిది



**భైంసా(మనవెలుగు) ఫిబ్రవరి 16 :** అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం భైంసా పట్టణంలోని డాక్టర్ అసోసియేషన్ భవనములో తెలంగాణ తెలుగు కళానిలయము, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు ముధోల్ నియోజకవర్గము అలాగే బాల రామ శతకం పుస్తకావిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. రాచరిక పరిపాలన వలన వలస పాలకుల పరిపాలన వలన అణగారిన తెలంగాణను విముక్తి చేయడానికి తెలంగాణ బిడ్డలు ధైర్య సాహసాలతో పోరాడి తెలంగాణను సాధించారు. ఈ పోరాటంలో ముధోల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ భాగస్వాములై ఉద్యమానికి ఊపిరి పోశారు . ఈ ఉద్యమకారులు చరిత్రను పుస్తక రూపంలో తీసుకొని రావడానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ ప్రయత్నం ఫలితంగా తెలంగాణ తెలుగు కళానిలయం రచయితల ఈ పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. ఉద్యమంలో భైంసా జేఏసీ ఆధ్వర్యంలో కళామిత్ర ఉద్యమ కళా బృందం వ్యవస్థాపకులు ఆష్ఠ దిగంబర్, నాని భోజన్న, బి. లక్ష్మణ్, విట్టల్ కాంలే, వసంత, నర్సయ్య, శ్రీకాంత్, శ్రీనిజ, దస లక్ష్మి,ప్రశాంత్, జ్యోష్న తదితర కళాకారులతో ఉద్యమాన్ని ఊగ్రుతలూగించారని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తెలంగాణ తెలుగు కళానిలయం కార్యవర్గ సభ్యులు సోమ జనార్దన్ రెడ్డి, జాదవ్ పుండలీక్ రావు పాటిల్ ,కడారి దశరథ్, పీసర శ్రీనివాస్ గౌడ్, బసవరాజులు ,సంయుక్తంగా తెలంగాణ ఉద్యమకారులు నియోజవర్గం పేరిట పుస్తకాన్ని తీసుకొని రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి, భైంసా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ .ఏ. దామోదర్ రెడ్డి , తెలంగాణ ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం.రామకృష్ణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, వైస్ చైర్మన్ ఫరూక్ అహ్మద్, మాజీ చైర్మన్ రాజేష్ బాబు, రిటైర్డ్ ఎంప్లాయీస్ అధ్యక్షులు నాగనాథ్ రచయితలు , జాదవ్ పుండలిక్ రావు పాటిల్, , పీసర శ్రీనివాస్ గౌడ్ ఉద్యమకారులు ,జేఏసీ నాయకులు రవి పాండే ,గిరిధర్ జంగ్మే, గౌతమ్ పింగ్లే ,భీంరావ్ డోన్ గ్రే, ముధోల్ నియోజకవర్గం ఉద్యమకారుల అధ్యక్షులు భోంస్లే పండిత్ రావు, జిల్లా నాయకులు చాకేటి లస్మన్న, కుబీర్ అధ్యక్షులు పుప్పాల పీరాజీ, కుంటాల అధ్యక్షులు రమేష్ గౌడ్ , సోలంకి భీమ్ రావు, బాశెట్టి రాజన్న,మాజీ కౌన్సిలర్ గౌతమ్ పింగ్లే , తలోడ్ శ్రీనివాస్,కూన వనిత,టి.జగన్ , సయ్యద్ ఇస్మాయిల్, నిర్మల్, సారంగాపూర్, సోన్, నర్సాపూర్, తానూర్, లోకేశ్వరం, ముధోల్, కుంటాల,కుబీర్, బాసర , భైంసా మండలాల ఉద్యమ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# భర్త వేధింపుల వల్లే భార్య హారిక పిల్లలతో సహా ఆత్మహత్య





**జగిత్యాల ప్రతినిధి(మన వెలుగు) ఫిబ్రవరి 16 :**వ్యక్తిగత కారణాలతో పిల్లలతో పాటు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన తీవ్ర విషాదంగా మిగిలింది పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల హారిక వ్యక్తిగత కారణాలతో పిల్లలతో కలిసి గురువారం రోజున పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం తెలిసిందే. కంబాల హారిక భర్త అయినా తిరుపతి వేధింపుల కారణంగా క్షణికావేశంలో తాను పురుగుల మందు తాగి తన పిల్లలు అయినా క్రిష్ణాంత్ (10) మరియు మయాంతి( 8)ఇద్దరు పిల్లలు కూడా అదే పురుగుల మందు త్రాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి తరలించగా కంబాల హారిక 14 తేదీన చికిత్స పొందుతూ యశోద హాస్పిటల్ లో మృతి చెందగా ఆదివారం తెల్లవారుజామున పిల్లలు అయినా కృష్ణంత్ కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రిలో మరియు మయాంతి కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు సంఘటన పై పెగడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు.దీనితో గ్రామంలో విషాదం నెలకొంది

# బంజారా సంక్షేమాలకు కట్టుబడి ఉంటాం

**బాసర(మనవెలుగు)ఫిబ్రవరి 16 :** బాసర మండల కేంద్రంలో జరిగిన బంజారా మహా భహిరంగ సభ భోగ్ బండార్ కు దాదాపు 15 వేల వరకు బంజారాలు తరలివచ్చారు. సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి ఐదు ఎకరాలు ఇప్పిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంపీ, జిల్లా ఎమ్మెల్యేలు, మహారాష్ట్ర మాజీ సీఎం, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. హాజరైన ప్రజలందరికీ స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నదానం చేయడం జరిగింది. సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు బాసర అమ్మవారి క్షేత్రంలో ఘనంగా జరిగాయి. భోగ్ బండార్ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేలాది సంఖ్యలో బంజారాలు నియోజకవర్గం నుండే కాకుండా మహారాష్ట్ర తో పాటు ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి తరలివచ్చారు. సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబుతో పాటు సేవాసమితి సభ్యులు రాజకీయాలకు అతీతంగా అందర్నీ ఆహ్వానించడంతో సభ సక్సెస్ అయిందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క విద్యార్థులతో కలిసి నృత్యాలు చేశారు. సేవాలాల్ మహారాజ్ అమ్మవారి క్షేత్రంలో 42 రోజుల పాటు దీక్ష చేశారని, స్మృతికి చిహ్నంగా ఇక్కడ దివ్య మందిరం నిర్మించాలని ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని బంజారా సంఘం నాయకులు సభా సాక్షిగా తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి



హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ బంజారాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈపాటికి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల కోడ్ ముగిశాక స్థలం ఇచ్చే విషయంలో మాట్లాడతామన్నారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ రామారావు మహారాజ్ ఆశయాలను నెరవేరుస్తానని, అమ్మవారి క్షేత్రంలో ఐదు ఎకరాల స్థలం ఇప్పిస్తానని అవసరమైతే ప్రభుత్వంతో పోరాడుతానన్నారు. వీరితోపాటు బోథ్ ఎమ్మెల్యేల అనిల్ జాదవ్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోకరావ్ చౌహన్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రెడ్డి రేఖ శ్యాం నాయక్ తో పాటు మాజీ మంత్రులు, బంజారా సంఘ ప్రముఖ నాయకులు పాల్గొన్నారు

# డిజిటల్ ఫోటో క్రియేషన్స్ ను పరిచయం చేసిన ఫ్లెక్సీ ప్రింటర్స్ మచ్చ రవి మృతి



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** జగిత్యాల కు డిజిటల్ ఫోటో క్రియేషన్స్ ను పరిచయం చేసిన సాయి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటర్స్ మచ్చ రవి (54) ఆకస్మిక మృతి.నిన్న సాయంత్రం గుండెపోటు రాగా,అతని కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మృతి చెందారు.ఆయన మృతి పట్ల ఫ్లెక్సీ అసోసియేషన్ సభ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కు చెందిన రవి ఇక్కడ తొలుతగా డిజిటల్ ఫోటో క్రియేషన్స్ నెలకొల్పాడు.తదనంతరం ఫ్లెక్సీ ప్రింటర్స్ రంగంలోకి అడుగు పెట్టి కుటుంబంతో ఇక్కడే స్థిరపడ్డారు. సృజనాత్మకంగా,ఆత్యాత్మికంగా ఆలోచించే మచ్చ రవి ఆర్ట్ రంగ ప్రపంచంలో తనకంటు ప్రత్యేక ముద్ర వేసుకున్నారు.నవదుర్గా సేవా సమితి లో ఓ సభ్యునిగా ఉంటూ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో,ఆలయ దుర్గా పీఠ క్షేత్రం నిర్మాణం కి తన సేవందించారు.తాను నడుపుతున్న ఫ్లెక్సీ రంగంలోనే బుల్లెట్ బండెక్కి వచ్చేతా...అనే పాట మీద్ద ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం పట్టణంలో 1000 మందితో నృత్య కార్యక్రమాన్ని నిర్వహించారు.రవి మచ్చ యూట్యూబ్ ఛానెల్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మినీ స్టేడియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా,నృత్య ప్రదర్శనలో మహిళలు,యువతులు,పెద్ద సంఖ్యలో చిన్నారులు మొత్తం వెయ్యి మందికి పైగా పాల్గొన్నారు. ఆయనకు భార్య,కుమారుడు, కుమార్తె ఉన్నారు.ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు,పట్టణ ప్రముఖులు సంతాపం వెలిబుచ్చారు.

# సాయిసహస్ర కు జిల్లా కలెక్టర్ అభినందనలు



**ముధోల్ మన వెలుగు ఫిబ్రవరి 16 :** నిర్మల్ జిల్లాలో నిర్మించిన చాపల మార్కెట్ నిరూపయోగంగా ఉంటుంది.. రోడ్డుపైనే విక్రమిస్తుంటే ప్రజలు కొనుక్కుంటున్నారు దీంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుంది ఇది గమనించిన చిన్నారి సాయిసహస్ర నేరుగా కలెక్టర్ దగ్గరకు వెళ్ళింది మార్కెట్ అందుబాటులోకి రాక పోతున్న ఇబ్బందులు ఆమె దృష్టికి తీసుకువెళ్ళింది సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చింది బాలిక ధైర్యంగా కలెక్టర్ దగ్గరకు వెళ్లడంతో ప్రజలు అభినందిస్తున్నారు

# బీసీ రిజర్వేషన్ల పెంపు పై స్పష్టత లేని అధికార,ప్రతిపక్ష పార్టీలు

**- బీసీ ముస్లింలను మినహాయించి తీర్మానం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం**

**- కుల సర్వే లో ముస్లిం బీసీలు హిందూ బీసీలు అంటూ ఎలా విభజిస్తారు..?**

**- ఎండి షబ్బీర్**





**మెట్‌పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 16:** తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బీసీ కూలగణన మరియు విద్య,ఉద్యోగ,రాజకీయ ల్లో రిజర్వేషన్ల పెంపు పై అధికార పార్టీ మరియు ప్రతిపక్ష పార్టీలు స్పష్టత లేకుండా ప్రకటనలు ఇస్తున్నారు.తెలంగాణ లో జరిగిన కుల గణన ద్వారా ఎవరెంత ఉన్నది స్పష్టం అయినందున బీసీ ల లెక్కలు తేలాయి కానీ బీసీలను కూడా హిందూ బీసీ లు ముస్లిం బీసీలు అని మతపరంగా విభజించడం బాధాకరం మతరాజకీయాలు చేసే వారు బీసీ లలో ముస్లిం బీసీ లను మినహాయించాలని అంటున్నారు ఇలాంటి ప్రకటనలు బీసీలను మత ప్రాతిపదికన విభజించాలనే కుట్రలు చేస్తున్నారు కాబట్టి బీసీలు 56% ఉన్నందున బిల్లు పెడితే 56% రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టాలిప్రతిపక్ష పార్టీలు , బీసీ కుల సంఘాలు కూడా బీసీ ముస్లింల ను కూడా పరిగణనలోకి తీసుకుని ఉద్యమించాలి ఎన్నికలు రాగానే మైనారిటీ గళం ఎత్తుకోవడం జరుగుతుంది తప్ప చిత్తశుద్ధితో కృషి జరగడం లేదు మైనారిటీల రిజర్వేషన్ల విషయానికి రాగానే విభజన రాజకీయాలు చేసి వాటిని మతపరంగా విభజించడం తో అవి అమలుకు నోచుకోవడం లేదు రాహుల్ గాంధీ జస్కి జిత్ని సజేదారి ఉస్కి ఉత్ని భాగ్యధారి ఎవరెంతో వారికి అంత అంటూన్నారుతెలంగాణలో బీసీ కులాలు 56% అని తెలపకుండా హిందూ బీసీ లు ముస్లిం బీసీలు అంటూ విభజించడం బాధాకరం ఉద్దేశ్య పూర్వకంగానే అమలుకు అడ్డకులకు అవకాశం కల్పించినట్లే ఇలా మతాల ద్వారా విభజించి పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధమన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో 42శతం రిజర్వేషన్ల పెంపును హామీ ఎలా ఇచ్చారో అర్థం కావడం లేదు బీసీ రిజర్వేషన్ల పెంపు పై అసెంబ్లీలో 56శతంరిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చెయ్యాలి 10శతం ముస్లిం బీసీ లను మినహాయించాలని చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు

# సమతా కుంభ్ తృతీయ బ్రహ్మోత్సవాల్లో నాలుగు ప్రపంచ రికార్డులు



సమతాకుంభ్ 2025 బ్రహ్మోత్సవాలు సకల జనుల సంబురంగా సాగుతున్నాయి. నిత్యక్రతువులు.. దేవతారాధనలతో ముచ్చింతల్ శ్రీరామనగరం ఇల వైకుంఠాన్ని తలపిస్తోంది. ఉత్సవాల ఏడోరోజు.. ఘంటసాల పవన్ కుమార్ ఆధ్వర్యంలో 3 వేల మందితో మహా బృందం చేసిన నాట్యం అందర్నీ ఆకట్టుకుంది. అంతేకాకుండా ఈ బృందం నాలుగు ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది.సమతా కుంభ్-2025 శ్రీరామానుజాచార్య-108 దివ్యదేశాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు మధ్యాహ్నం జరిగిన మహానాట్య బృందం 4 ప్రపంచ రికార్డ్స్ నమోదు చేసింది. సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో సమతా కుంభ్-2025-108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఘంటసాల పవన్ కుమార్ ఆధ్వర్యంలో 3 వేల మంది తో మహా బృందం చేసిన నాట్యం అందర్నీ ఆకట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాల నుంచి వచ్చిన 3 వేల మంది చిన్నారులు వివిధ నృత్య రూపాలతో ఆ దేవదేవుడికి కళాభిషేకం చేశారు. ఇండియన్ వరల్డ్ రికార్డు, వండర్ బుక్ అఫ్ రికార్డ్స్, గోల్డెన్ స్టార్ రికార్డు, జీనియస్ బుక్ అఫ్ రికార్డ్స్ వంటి నాలుగు రికార్డులను నమోదు చేసింది. నృత్యంతో నాలుగు ప్రపంచ రికార్డులు నెలకొల్పిన విద్యార్థులను శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి అభినందించారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**రాజమండ్రి (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో అధికారుల నిర్లక్ష్యం 24 ఏళ్ల యువకుడి ప్రాణాన్ని బలి తీసుకుంది. అక్కడ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. ఇందుకోసం తీసుకువచ్చిన డ్రైనేజీ పైపులను రోడ్డుకు అడ్డంగా వేశారు. ఈ విషయం తెలియని యువకుడు అటువైపు వచ్చాడు. రోడ్డుపై ఉన్న పైపులను గమనించక ఢీకొట్టాడు. దీంతో 24 ఏళ్ల విజయ్ రూపాస్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. రాజమండ్రి గోరక్షణ పేట జంక్షన్ దగ్గర జరిగిందీ ప్రమాదం ఎంబీఏ పూర్తి చేసిన యువకుడు విజయ్ మృతిపై సొంతూరు తుమ్మలోవలో విషాదఛాయలు అలుముకున్నాయి. రోడ్డు పనులు జరుగుతున్నాయని అధికారులు కనీసం హెచ్చరిక బోర్డు కూడా పెట్టలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ రోడ్డుకి అడ్డంగా పైపులు వేస్తే అధికారులు, పోలీసులు ఏం చేస్తున్నారని యువకుడి తండ్రి ప్రశ్నిస్తున్నారు.ఎంబీఏ పూర్తి చేసి ప్రస్తుతం ఫ్లవర్ డెకరేషన్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు విజయ్. ఫ్లవర్ డెకరేషన్ పూల కోసం ఆర్టీసీ బస్టాండ్‌కి వెళ్తుండగా ఘటన జరిగినట్లు బంధువులు చెప్తున్నారు. చేతికి అందించిన కొడుకు చనిపోవడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

# నాగేంద్రలో వికృత రూపం దాల్చిన కామం



**విశాఖ (మన వెలుగు) ఫిబ్రవరి 16 :** వివాహిత వసంత ఆత్మహత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితుడి నాగేంద్ర మొబైల్ ఫోన్ సీజ్ చేశారు పోలీసులు. నాగేంద్ర ఫోన్ నిండా పోర్న్ వీడియోలు ఉన్నట్లు తెలిసింది. నాగేంద్ర ఇంట్లో లైంగిక సామర్థ్యం పెంచే %జూచీఖీ×ఖూ% టాబ్లెట్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లైంగిక పటుత్వం కోసం పసరు మందులు కూడా వాడినట్టు గుర్తించారు. మొదట్లో ప్రోటీన్, విటమిన్ టాబ్లెట్స్ అని చెప్పిన నాగేంద్ర.. భార్యకు నెలసరి రోజుల్లో కూడా టార్చర్ చేసినట్లు బంధువులు చెబుతున్నారు. శృతిమించిన అసహజ శృంగార వాంఛలతో నాగేంద్ర ఆమెను వేధించినట్లు సమాచారం.మందులు వాడి పోర్న్ వీడియోల్లాగా తనతో వ్యవహరించాలని భార్యను టార్చర్ పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. భార్యను మానసికంగా, శారీరకంగా వేధించడమే కాకుండా%ౌ% అత్తకు కాల్ చేసి కూతురు సహకరించట్లేదని వేధించనట్లు తెలుస్తోంది. భర్త వికృతి చేష్టలు, వేధింపులకు ఒత్తిడికి గురై భార్య ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు చెబుతున్నారు. నాగేంద్ర మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు పోలీసులు. ఇప్పటికే నాగేంద్రను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టడంతో.. ఈనెల 24 వరకు రిమాండ్ విధించారు. నిందితుడ్ని సెంట్రల్ జైలుకు తరలించారు.